సాక్షి
పశ్చిమగోదావరి
శనివారం | 10 | జూన్ | 2023



కాంట్రాక్ట్ లెక్చరర్లకు మంచిరోజులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల ఉద్యోగాలను క్రమబద్ధీకరించనుండటంతో సర్వత్రా ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. 8లో ▸



భానుడి భగభగలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం బెంబేలెత్తుతున్నారు. ఎండ తీవ్రత, వడగాలులతో ఇబ్బంది పడుతున్నారు. 8లో ▸



బీసీల పక్షపాతి జగన్

బీసీల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు నిరూపించుకున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. 8లో ▸

వైద్య విద్య తరగతులు షురూ

విద్యారంభం కరిష్యామి

- ఆగస్టు నుంచి మెడిసిన్ తరగతులు
- తుదిదశలో ఏలూరు వైద్య కళాశాల నిర్మాణ పనులు
- 150 ఎంబీబీఎస్ సీట్లతో ప్రారంభం
- అన్ని అనుమతులు మంజూరు



హేలాపురి.. వైద్య విజ్ఞాన సిరి: చురుగ్గా సాగుతున్న ఏలూరు వైద్య కళాశాల నిర్మాణ పనులు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: జిల్లా ప్రజల చిరకాల స్వప్నం సాకారం కానుంది. అన్ని హంగులతో మెడికల్ కళాశాల సిద్ధమవుతోంది. ఏలూరులో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం తుది దశకు చేరుకుంది. 90 శాతం పనులు పూర్తి చేసుకుని నెలాఖరు నాటికి భవనం ముస్తాబవుతోంది. ఆగస్టు 1వ తేదీ నుంచి 150 మెడికల్ సీట్లతో కళాశాలను ప్రారంభించనున్నారు. దీంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. దశాబ్దాల కాలంగా ఏలూరులో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. గత పాలకులు నిర్లక్ష్యం చేసినా ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని యుద్ధప్రాతిపదికన అనుమతులు తీసుకోవడంతో పాటు నిర్మాణం పూర్తిచేసి మొదటి విద్యా సంవత్సరానికి సిద్ధం చేసింది.

రూ.525 కోట్లతో.. ఏలూరు ప్రభుత్వ వైద్యకళాశాల టీచింగ్ హాస్పటల్, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి అభివృద్ధికి మొత్తంగా కలిపి రూ.525 కోట్లు మంజూరయ్యాయి. ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో సువిశాల విస్తీర్ణంలో సమగ్ర వైద్యకళాశాల, ఇతర అధునాతన సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించడానికి వీలుగా లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాన్ని డీఎంహెచ్ఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్నారు. 1.92 ఎకరాల విస్తీర్ణంలో రూ.38 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి.

ఎన్ఎంసీ పరిశీలన : నేషనల్ మెడికల్ కమిషన్ బృంద సభ్యులు రెండు సార్లు నిర్మాణ పనులు పరిశీలించడంతో పాటు అన్ని అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో గత నెలలో 2023–24 వైద్య విద్యకు సంబంధించి 150 సీట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఐదు అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసి ఇంటీరియల్ పనులు, ఇతర పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరుకు భవనాన్ని కాంట్రాక్టర్ అప్పగించనున్నారు. ఆగస్టు 1 నుంచి కొత్త విద్యా సంవత్సరానికి ప్రారంభించడానికి వీలుగా అన్ని అధికారిక లాంఛనాలు పూర్తి చేసి సర్వం సిద్ధం చేస్తున్నారు. దీంతో పాటు పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లులో మరో మెడికల్ కళాశాల నిర్మాణంలో ఉంది. వచ్చే ఏడాది విద్యా సంవత్సరానికి అక్కడ కూడా తరగతులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

లక్ష చదరపు అడుగుల్లో..

ఏలూరులోని డీఎంహెచ్ఓ కార్యాలయ ప్రాంగణంలో రూ.38 కోట్ల వ్యయంతో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో వైద్య కళాశాల నిర్మాణం పూర్తయింది. జీప్లస్–4 భవనాన్ని నిర్మించి 8 తరగతి గదులు, 8 ల్యాబ్‌లు, 4 లెక్చరర్ థియేటర్స్, 3 మ్యూజియమ్స్, 250 మంది కూర్చొనేలా మల్టీపర్పస్ హాల్, లైబ్రరీ, స్కిల్ తదితర ల్యాబ్‌లు ఏర్పాటుచేశారు. ఇటీవల రాష్ట్ర వైద్యశాఖ ఉన్నతాధికారులు భవనాన్ని పరిశీలించి విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక సౌకర్యాలపై దృష్టి సారించి, క్యాంటీన్‌తో పాటు ఇతర సౌకర్యాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీ నుంచి విద్యా సంవత్సరం ప్రారంభించి నీట్ ద్వారా 150 ఎంబీబీఎస్ సీట్లను భర్తీ చేయనున్నారు.

150 అడ్మిషన్లతో ప్రారంభిస్తాం



కేంద్ర ప్రభుత్వం అన్ని అనుమతులు మంజూరు చేయడంతో వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలో ఏలూరులో వైద్య కళాశాలను ప్రారంభిస్తున్నాం. ఈ ఏడాది 150 ఎంబీబీఎస్ సీట్లు మంజూరయ్యాయి. ఆగస్టుకి తరగతులు ప్రారంభించి రానున్న విద్యా సంవత్సరాల్లో సీట్ల సంఖ్యను పెంచేలా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం.

– డాక్టర్ ఎంవీ భీమేశ్వర్, ప్రిన్సిపాల్

వైఎస్సార్ సీపీకే మహిళల మద్దతు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



మంత్రి కొట్టును సత్కరిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్రంలో మహిళల మద్దతు వైఎస్సార్ సీపీకే ఉందని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వెల్లడవుతోందని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. వైఎస్సార్ సీపీ మహిళా మండల అధ్యక్షురాలు నూనె రాధాకృష్ణ కుమారి దంపతులు శుక్రవారం మంత్రి కొట్టును కలిసి ఆయన్ను సత్కరించారు. తనను రూరల్ అధ్యక్షురాలిగా నియమించడంపై రాధాకృష్ణ కుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ సీఎం జగన్ మహిళలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి ఉన్నత పదవులను అప్పగించారన్నారు. సంక్షేమ పథకాల అమలుతీరుపై గడపగడపనా సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి మహిళలకు ఇంతటి ప్రాధాన్యమివ్వలేదన్నారు. సంక్షేమ ఫలాలను నేరుగా ఖాతాలకు జమ చేయడం, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, డ్వాక్రా రుణమాఫీ, వడ్డీ మాఫీ వంటి పథకాలతో మహిళలు ఆర్థిక స్వావలంబనకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తాడేపల్లిగూడెం మండలం నుంచి వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ ఇచ్చేందుకు మహిళా శక్తిని సంఘటిత పరచాలని ఆయన సూచించారు. కుమారి భర్త సత్యనారాయణ పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

ప్రభుత్వ సలహాదారు సజ్జలను కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్



ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ. చిత్రంలో ఎమ్మెల్యేలు కొఠారు, పుప్పాల

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని శుక్రవారం అమరావతిలోని ఆయన కార్యాలయంలో దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు, నూతన జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు ఉన్నారు.

నారుమడులను వేగిరపర్చాలి



సూచనలిస్తున్న జేడీఏ వెంకటేశ్వరరావు

కాళ్ల: రైతులు జూలై నాటికి నారుమడులు పూర్తి చేసుకోవాలని, అలాగే స్వల్ప కాలిక పంటలు వేసుకోవాలని వ్యవసాయశాఖ జేడీఏ జెడ్.వెంకటేశ్వరరావు అన్నారు. కాళ్లకూరు సొసైటీలో శుక్రవారం రైతు సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుందని, ఇంటర్మీడియెట్ పూర్తిచేసి, పాస్‌పోర్టు ఉన్న వారు అర్హులని తెలిపారు. సీజన్ రాకముందే ఆర్బీకేలో ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. జిల్లా ఆక్వా సలహా మండలి సభ్యుడు పెన్మత్స ప్రసాదరాజు మాట్లాడుతూ ఈ–ఫిష్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నమోదు చేయాలని కోరారు. ఆక్వా రైతులకు రాయితీపై ఎరువులు అందించాలన్నారు. మండల రైతు సలహా కమిటీ సభ్యుడు రుద్రరాజు వెంకటరామకృష్ణంరాజు, ఏడీఏ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి జయవాసుకి పాల్గొన్నారు.

12న అప్రెంటీస్ మేళా

ఉండి: ఎన్నార్పీ అగ్రహారంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 12న ఉదయం 10 గంటలకు అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్టు ఐటీఐ జిల్లా కన్వీనర్ వి.శ్రీనివాసరాజు తెలిపారు. పీఎం నేషనల్ అప్రెంటీస్ మేళాలో జిల్లాలోని వివిధ ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులని చెప్పారు. అభ్యర్థులు నేరుగా విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

ఎన్‌సీసీ స్మారక నాణెం సేకరణ



రూ.75 నాణెం, మహ్మద్ ఆలీఖాన్

ఏలూరు టౌన్: నగరానికి చెందిన నాణేల సేకరణ కర్త మహ్మద్ ఆలీఖాన్ మరో అపురూప నాణాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. దేశంలో నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) ఏర్పాటుచేసి 75 ఏళ్లు పూర్తిచేసుకున్న తరుణంలో ఆర్బీఐ ఇటీవల రూ.75 నాణాన్ని విడుదల చేసింది. దీనిని ఆలీఖాన్ సేకరించారు. ఆయన ఒకప్పటి ఎన్‌సీసీ కేడెట్ కావడం విశేషం. 1998లో ఢిల్లీలో జరిగిన ఎన్‌సీసీ స్వర్ణోత్సవ, భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్రపతి ముందు జరిగిన కవాతులో సైతం పాల్గొని జిల్లా బెస్ట్ క్యాడెట్ అవార్డును సొంతం చేసుకున్నారు. పాఠశాల స్థాయిలో ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్, కళాశాల స్థాయిలో బీ, సీ సర్టిఫికెట్లు సాధించి ప్రతిభ చూపారు.

మధ్యాహ్న భోజనానికి ఏర్పాట్లు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వేసవి సెలవుల అనంతరం ఈనెల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి అవసరమైన సరుకులు సిద్ధం చేసుకోవాలని ఏలూరు డీఈఓ ఎస్‌వీ రవిసాగర్ ఆదేశాలు జారీ చేశారు. ఫోర్టిఫైడ్ బియ్యం, రాగి పిండి, బెల్లం కోసం ఎఫ్‌పీ దుకాణం లేదా ఎండీయూ వాహనాలను సంప్రదించాలన్నారు. కోడిగుడ్డు, చిక్కీ తీసుకోవడానికి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

పెరిగిన వర్జీనియా ధర

జంగారెడ్డిగూడెం: వర్జీనియా పొగాకు ధర గణనీయంగా పెరగడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. గురువారం వరకు అత్యధిక ధర కేజీకి రూ.210 మాత్రమే పలకగా, శుక్రవారం ధర రూ.233కు చేరుకుంది. స్థానిక 2వ పొగాకు వేలం కేంద్రంలో నాణ్యత గల పొగాకు బేళ్లకు కిలో రూ.233, మిగిలిన బేళ్లకు కిలో రూ.232 ధర పలికింది.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎన్‌జీఓ అధ్యక్ష, కార్యదర్శులు చోడగిరి శ్రీనివాస్, రామారావు
-ఏలూరు (మెట్రో)

దళితుల పేరిట మోసాలను సహించం

ఎస్సీ కమిషన్ సభ్యుడు ఆనందప్రకాష్



పెరుగులంక భూములను పరిశీలిస్తున్న ఎస్సీ కమిషన్ సభ్యుడు ఆనందప్రకాష్

యలమంచిలి: దళితుల పేరిట మోసాలకు పాల్పడితే ఎస్సీ కమిషన్ సహించదని ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్ హెచ్చరించారు. చించినాడలోని పెరుగులంక భూములను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 1982లో 52 ఎకరాల పెరుగులంక భూములను 228 మంది దళిత, బడుగు బలహీన వర్గాలకు అప్పటి ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. 40 ఏళ్లలో ఈ పట్టా భూములకు ఆనుకుని మరింత లంక భూమి పెరిగిందన్నారు. జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల పూడికకు పెరిగిన లంక భూమిలో తువ్వ ఇసుకను తవ్వి తరలిస్తుంటే పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు దళితుల భూములను లాక్కుంటున్నారని అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. దళితుల పేరిట మోసపు ప్రచారం చేసే వారిని ఎస్సీ కమిషన్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైతే ఎమ్మెల్యే నిమ్మలకు సమన్లు పంపి విచారణ చేస్తామన్నారు. ఇక పెరుగులంక పట్టా భూములు చేతులు మారినట్టు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై సమగ్ర విచారణ చేపడతామన్నారు. పట్టా భూములు చేతులు మారినట్టు నిర్ధారణ అయితే కమిషన్ భూములను స్వాధీనం చేసుకుని కొత్తగా అర్హులను గుర్తించి పట్టాలు జారీ చేస్తామన్నారు. చించినాడ సర్పంచ్ దంగేటి రాజమణి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇదే ప్రదేశంలో మట్టిని తెలుగుదేశం, సీపీఎం నాయకులు కలిసి ప్రైవేట్ వ్యక్తులకు అమ్మాలని చూశారన్నారు. అప్పుడు వైఎస్సార్ సీపీ నాయకులు అడ్డుకున్న సంగతి మరచిపోవద్దని గుర్తు చేశారు. విజిలెన్స్ మానటరింగ్ కమిటీ డివిజన్ సభ్యుడు విప్పర్తి నవీన్, ఉప సర్పంచ్ రుద్రరాజు చిన్న, వైఎస్సార్ సీపీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

పెండింగ్ బిల్లులపై ప్రత్యేక దృష్టి



ఏలూరు జెడ్పీ కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు(మెట్రో): ఉమ్మడి పశ్చిమగోదావరి జెడ్పీ చైర్‌పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఘంటా పద్మశ్రీ పెండింగ్ బిల్లులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏలూరులోని జిల్లాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం తొలిసారిగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ బిల్లులపై ఆరా తీశారు. సి–సెక్షన్‌లోని శరత్ అనే ఉద్యోగి తన వద్ద 50 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈనెల 14 నాటికి పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేస్తానని చెప్పారు. బిల్లులను ఆన్‌లైన్ చేయడంలో ఆలస్యంపై చైర్‌పర్సన్ ప్రశ్నించారు. ఏఓ బదిలీ కావడంతో ఆలస్యమైందని ఉద్యోగులు సమాధానమిచ్చారు. మరో ఏఓకు ఆన్‌లైన్ పనులు అప్పగించాలని సీఈఓను చైర్‌పర్సన్ ఆదేశించారు. మరో ఉద్యోగి తన వద్ద 15 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పగా ఈనెల 15 నాటికి పూర్తిస్థాయిలో బిల్లులను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఈనెల 17 నాటికి అన్ని కేడర్లలో కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఏఓ పదోన్నతి పొందడానికి అర్హులైన సీనియర్ అసిస్టెంట్లు ఈనెల 12న సాయంత్రం భేటీ కావాలని ఆదేశించారు. జెడ్పీ సీఈఓ కేవీఎస్ఆర్ రవికుమార్, ఏఓలు పాల్గొన్నారు.

టీచర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు టౌన్: ఏలూరులోని సురేష్‌చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈనెల 16వ తేదీ ఉదయం 10 గంటల నుంచి వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. గణితం, తెలుగు, ఫిజిక్స్, నేచురల్ సైన్స్, ఇంగ్లిష్, సోషల్ సబ్జెక్టు టీచర్ల ఉద్యోగాలకు బీఈడీ అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పీఈటీ, బీపీఈడీ, ఎంపీఈడీ, ప్రైమరీ స్కూల్లో హిందీ సబ్జెక్టు టీచర్లు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆపన్నహస్తం

సాక్షి ఎఫెక్ట్



చిన్నారి తండ్రికి నగదు అందిస్తున్న ఉద్యోగులు

పాలకొల్లు సెంట్రల్: 'సాక్షి'లో ఈనెల 6న 'పసిబిడ్డ వైద్యానికి ఆదుకోండి సారూ' శీర్షికన ప్రచురించిన కథనానికి దాతలు స్పందించారు. చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. పాలకొల్లు హౌసింగ్ బోర్డు కాలనీ 25వ వార్డుకు చెందిన జక్కంపూడి వెంకటేష్, దేవి దంపతుల మూడు నెలల కుమార్తె క్రానియో సినోస్టోసిస్ వ్యాధితో బాధపడుతుండగా.. ఆమె వైద్యానికి పట్టణంలోని 14 సచివాలయాలకు చెందిన వలంటీర్లు, సచివాలయ అడ్మిన్‌లు, సెక్రటరీలు స్పందించి రూ.72,800 సేకరించారు. శుక్రవారం తండ్రి వెంకటేష్‌కు ఆర్థిక సాయం అందించారు. చిన్నారి తల్లి వలంటీర్‌గా పనిచేస్తోంది. కాకినాడలో మంగళవారం చిన్నారికి చికిత్స చేసామని వైద్యులు చెప్పినట్టు తండ్రి వెంకటేష్ తెలిపారు. సాయమందించిన వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం సొమ్ముల చెల్లింపుల్లో ముందంజ

- జిల్లాలో 2.19 లక్షల ఎకరాల్లో దాళ్వా వరి సాగు
- 6.37 లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- 70,210 మందికి రూ.1,186.98 కోట్ల చెల్లింపు



భీమవరం ప్రాంతంలో ధాన్యం పట్టుబడి

సాక్షి, భీమవరం: జిల్లాలో దాళ్వా ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుంది. ఒడిదుడుకులను అధిగమిస్తూ దాళ్వా మాసూళ్ల ప్రారంభం నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించింది. వేగంగా ధాన్యం సేకరించడంతో పాటు రైతుల బ్యాంకు ఖాతాలకు ధాన్యం సొమ్ములను త్వరితగతిన జమచేసేలా చర్యలు తీసుకుంది. జిల్లాలో 2.19 లక్షల ఎకరాల్లో దాళ్వా వరి సాగు చేయగా 6.40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించి ఈ మేరకు 270 రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాట్లు చేసింది. అయితే మాసూళ్ల సమయంలో అకాల వర్షాల వల్ల కొన్ని ప్రాంతాల్లో కళ్లాల్లోని ధాన్యం తడవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. దీంతో ప్రభుత్వ యంత్రాంగం రైతులు ధాన్యం అమ్మకాలకు సహకరించేందుకు గ్రామస్థాయిలోనే వీఆర్వో, వీఏఏ, పంచాయతీ సెక్రటరీ, కో–ఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్లను నియమించింది. ధాన్యం పట్టుబడికి ఎప్పటికప్పుడు గోనె సంచులు సరఫరా చేయడం, హమాలీలు, వాహనాలను ఏర్పాటుచేయడం వంటి చర్యలతో ధాన్యం కొనుగోలు వేగంగా జరిగింది.

రూ.1,299 కోట్ల ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలోని 20 మండలాల్లో ఇప్పటివరకు 73,320 మంది రైతుల నుంచి రూ.1,299 కోట్ల విలువైన 6.37 లక్షల టన్నుల ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేశారు. దీనిలో సుమారు 70,210 మంది రైతులకు దాదాపు రూ.1,186.98 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. ధాన్యం విక్రయించిన 21 రోజుల్లోనే నగదు చెల్లించాలని ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ పలువురు రైతులకు గడువు కన్నా ముందుగానే నాలుగైదు రోజుల్లోనే సొమ్ములు జమచేస్తున్నారు. అలాగే గోనె సంచుల యూజర్ చార్జీల కింద రూ.540 లక్షలకు రూ.363.61 లక్షలు, హమాలీ చార్జీల కింద రూ.1,401.52 లక్షలకు రూ.1,108.69 లక్షలు, రవాణా చార్జీల కింద రూ. 2,074.67 లక్షలకు రూ.1,423.93 లక్షలను చెల్లించారు.

లక్ష్యానికి చేరువలో..



జిల్లాలో ధాన్యం కొనుగోలులో దాదాపు లక్ష్యానికి చేరువగా ఉన్నాం. దాళ్వా సీజన్‌లో 6.40 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం కాగా ఇప్పటివరకు 6.37 లక్షల టన్నులు కొనుగోలు చేశాం. రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో త్వరితగతిన నగదు జమ చేస్తున్నాం. కొద్దిమంది రైతులకు సుమారు రూ.100 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. అలాగే రవాణా, హమాలీ చార్జీలను సైతం రైతుల ఖాతాలకు జమ చేస్తున్నాం.

– టి.శివరామప్రసాద్, జిల్లా సివిల్ సప్లయీస్ మేనేజర్, భీమవరం

యువతకు నైపుణ్య శిక్షణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.ఓ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, టు వీలర్ టెక్నీషియన్, ఆర్ అండ్ ఏసీ టెక్నీషియన్, అసోసియేటివ్ డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు శిక్షణ ఇవ్వనున్నట్టు ప్రభుత్వ డీఎల్‌టీసీ ప్రిన్సిపాల్ ఉగాది రవి ఓ ప్రకటనలో తెలిపారు. ఏలూరులోని ప్రభుత్వ డీఎల్‌టీసీ/ఐటీఐ కళాశాల స్కిల్‌హబ్‌లో శిక్షణ ఇస్తారని, ఈనెల 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పించేందుకు కొన్ని పరిశ్రమల యాజమాన్యాలతో ఒప్పందం చేసుకున్నట్టు తెలిపారు. పదో తరగతి, ఐటీఐ పూర్తి చేసిన 30 ఏళ్లలోపు వారికి మూడు నెలల శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కో–ఆర్డినేటర్ సునిల్‌ను సెల్ 9493482414లో సంప్రదించాలని కోరారు.

క్లుప్తంగా

ఏలూరు లిఫ్టర్ రేవతికి బంగారు పతకం

ఏలూరు రూరల్: జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఏలూరు శాయ్ సెంటర్ లిఫ్టర్ ఎ.రేవతి బంగారు పతకం సాధించిందని సెంటర్ ఇన్‌చార్జి డీఎస్‌వీ వినాయక్ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుంచి 13వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో 66వ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయని, 75 కేజీల శరీర బరువు విభాగంలో రేవతి బంగారు పతకం సొంతం చేసుకుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ సెంటర్ అథ్లెట్ లక్ష్మణ్ 400 మీటర్ల హర్డిల్స్‌లో బ్రాంజ్ మెడల్ సాధించారని, 200 మీటర్ల పరుగు పందెంలో లతీఫ్, 110 మీటర్ల హర్డిల్స్‌లో శామ్యూల్‌రాజ్, 800 మీటర్ల పరుగులో రాకేష్, జావలిన్ త్రో అంశంలో మానస ప్రతిభ చాటారని గుర్తుచేశారు.

రేషన్ బియ్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్నా రేషన్ బియ్యం

ఇరగవరం: మండలంలోని తూర్పువిప్పర్రులో శుక్రవారం 1500 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సివిల్ సప్లయీస్ ఆర్ఐ పోతురాజు తెలిపా రు. తూర్పువిప్పర్రుకు చెందిన సమయం స్వామి అనే వ్యక్తి రేషన్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తుండగా పట్టుకున్నామని చెప్పారు. బియ్యాన్ని పెనుమంట్ర ఎంఎల్ఎస్ పాయింట్‌కి, వాహనాన్ని ఇరగవరం పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. విజిలెన్స్ ఎస్సై రంజిత్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్లకు మంచిరోజులు

- పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తింపు
- ఉమ్మడి జిల్లాలో సుమారు 250 మందికి లబ్ధి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 29

సాక్షి, భీమవరం: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు మంచి రోజులు వచ్చాయి. ఎన్నో ఏళ్లుగా అరకొర వేతనాలతో ఏడాదికి కేవలం 10 నెలల జీతాలతోనే బతుకుబండి లాగుతోన్న లెక్చరర్లకు వైఎస్సార్‌సీపీ అధికారంలోనికి వచ్చిన తరువాత జీతాలు పెరిగాయి. తాజాగా పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తింపు వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని సదుపాయాలు అమలవుతుండడంతో జిల్లాలోని సుమారు 250 మంది అధ్యాపకుల కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3,629 మంది లెక్చరర్లు పని చేస్తుండగా.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 29 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దాదాపు 250 మంది లెక్చరర్స్ పనిచేస్తున్నారు.

నెలకు రూ.57,100.. ఏడాదంతా జీతం

విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉద్యోగంలో చేరిన కాంట్రాక్టు లెక్చరర్స్‌కు గత ప్రభుత్వాలు నెలకు రూ.18 వేల అరకొర జీతాలతో ఏడాదికి 10 నెలలు మాత్రమే జీతాలిచ్చేవి. తమను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని కాంట్రాక్టు లెక్చరర్స్ ఎంతో కాలంగా పోరాటాలు చేశారు. అయినా వీరి గోడును గత ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. కాంట్రాక్టు లెక్చరర్స్ సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో విద్యపై ప్రత్యేక దృష్టిపెట్టిన ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్స్ జీతాలను నెలకు రూ.37,100 పెంచారు. గత ఏడాది జనవరిలో పీఆర్సీ పెంచడంతో వీరికి ఒకేసారి రూ.20 వేలు వేతనం పెరిగింది. దీంతో ప్రస్తుతం లెక్చరర్స్‌కు నెలకు రూ.57,100 అందుకుంటున్నారు. అలాగే ఏడాదంతా పూర్తిగా జీతం ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2014 జూన్ 2వ తేదీ నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో కాంట్రాక్టు లెక్చరర్స్‌కు మంచిరోజులొచ్చాయి. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా తీసుకున్న నిర్ణయం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పేదలకు సైతం కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందిచాలనే లక్ష్యంతో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్స్‌ను క్రమబద్ధీకరించడం వల్ల లెక్చరర్స్ మరింత శ్రద్ధగా విద్యాబోధన చేసే అవకాశముంటుందని, తద్వారా మంచిఫలితాలు సాధించవచ్చని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాబోధన చేస్తున్న అధ్యాపకుడు

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణ ఎంతో ఆనందదాయకం. గతంలో రూ.18 వేల జీతాలకే పనిచేసిన లెక్చరర్స్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీతాలు పెంచడంతోపాటు క్రమబద్ధీకరిచడంతో అనేక సదుపాయాలు కలగనున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ లెక్చరర్స్ ప్రభుత్వానికి రుణపండి ఉంటారు.

– టీజే గాంధీ, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

క్రమబద్ధీకరణ ఆనందదాయకం



గతంలో నెలకు కేవలం రూ.18 వేల జీతానికే పనిచేశాం. గత 18 ఏళ్లుగా కృష్ణా జిల్లా పెడనలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా జీవితం ప్రారంభించా. ఏళ్ల తరబడి అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యాం. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చాక జీతం రూ.57 వేలకు పెరగడమేగాక, తాజాగా క్రమబద్ధీకరిస్తూ తీసుకున్న నిర్ణయం ఎంతో సంతోషానిచ్చింది.

– నల్లి రవి, కాంట్రాక్ట్ లెక్చరర్, యండగండి

జర్మనీలో నర్సింగ్ ఉద్యోగావకాశాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జర్మనీ దేశంలో స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు పొందేందుకు జిల్లాలోని బీఎస్సీ నర్సింగ్ చేసిన వారికి జర్మన్ భాషలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, టీఏకేటీ ఇంటర్నేషనల్, ఏపీఎస్ఆర్‌టీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. 20 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు ఉండి, సాధారణ అసుపత్రుల్లో రెండేళ్ల నర్సింగ్ అనుభవం కలిగి జర్మన్ భాష నేర్చుకోవడానికి ఆసక్తి ఉన్నవారు అర్హులని తెలిపారు. తప్పనిసరిగా నర్సింగ్ గ్రాడ్యుయేట్ అయిఉండాలని పేర్కొన్నారు. విజయవాడ, తాడేపల్లిలోని కేఎల్ యూనివర్శిటీలో జూలై 1వ తేదీ నుంచి రెండు నెలలపాటు బి1 శిక్షణ ఇస్తారని, జర్మనీ వెళ్లేందుకు విమాన చార్జీలు చెల్లిస్తారని, జర్మనీలో ఉచిత భోజన, వసతి ఏర్పాటు చేస్తారని వివరించారు. మొదటి 6 నెలలు ప్రారంభ జీతం నెలకు 1000 యూరోలు (భారతదేశ కరెన్సీ రూ.89 వేలు) చెల్లిస్తారని, తరువాత 6 నెలలు ఉద్యోగంతో పాటు జర్మనీలో బీ2 సర్టిఫికేషన్ కోసం శిక్షణ ఇస్తారని తెలిపారు. బీ2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి నెలకు 2,500 యూరోలు (దాదాపు రూ.2.25 లక్షలు) చెల్లిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 30వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు 96663 22032, 96525 03799లో సంప్రదించాలని తెలిపారు.

బాలుడి అదృశ్యంపై కేసు

జంగారెడ్డిగూడెం: బాలుడు అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. కామవరపుకోట బ్రాహ్మణ బజార్‌కు చెందిన మేడూరి కృష్ణ నాగ వీరేంద్ర లక్ష్మణ్ (17) తాను చదువుకున్న పాఠశాల, ఇంటర్ కళాశాలలో స్టడీ సర్టిఫికెట్ తెచ్చుకునేందుకు ఈనెల 8న జంగారెడ్డిగూడెం వచ్చాడన్నారు. దరఖాస్తు చేసిన అనంతరం జంగారెడ్డిగూడెం పద్మ థియేటర్‌లో సినిమా చూసేందుకు వెళ్లాడని, రాత్రయినా ఇంటికి రాకపోవడంతో శుక్రవారం బాలుడు తండ్రి శ్రీరామచంద్రమూర్తి ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

ప్రచండ భానుడి భగభగలు

- పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు
- అల్లాడిపోతున్న ప్రజలు

తణుకు: ఎండలు మండుతున్నాయి. జనజీవనాన్ని స్తంభింపజేస్తున్నాయి. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రోజురోజుకూ పెరుగుతోన్న ఉష్ణోగ్రతలు నిప్పుల వర్షాన్ని కురిపిస్తున్నట్టుగా ఉంది. ఇంట్లోంచి బయటకు రావడానికి ప్రజలు హడలెత్తిపోతున్నారు. రోహిణీ కార్తె ప్రారంభం నుంచే ప్రచండ భానుడి భగభగలకు ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ఎండ తీవ్రతకు భూమిలోంచి సెగలు రావడంతో వడగాల్పులు వీస్తున్నాయి. రాత్రివేళ కూడా వేడిగాలులతో ఉక్కబోతను తట్టుకోలేక ప్రజలు అల్లా డిపోతున్నారు. సాయంత్రం 4 గంటల తర్వాత కూడా వేడి గాలులు, వడగాడ్పులు ఉండడంతో పిల్లలు, వృద్ధులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. శుక్రవారం గరిష్టంగా ఏలూరు నగరం, భీమవరం, తణుకు తదితర పట్టణాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జూన్ రెండో వారం ప్రవేశించినప్పటికీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు ఆందోళనచెందుతున్నారు.

అప్రకటిత కర్ఫ్యూ

పది రోజులుగా భానుడి భగభగలతో ప్రజలు ఇళ్లల్లోంచి బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. ఉదయం 11 గంటల సమయానికే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్న సమయంలో అప్రకటిత కర్ఫ్యూను తలపిస్తున్నాయి. నిత్యం జనంతో రద్దీగా ఉండే ప్రధన రహదారులు, ప్రధాన సెంటర్లు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జనసంచారం లేక వెలవెలబోతున్నాయి. ఎండ వేడిమితో అల్లాడుతున్న జనానికి, వేడిగాలులు మరింత ఇబ్బంది పెడుతున్నాయి. ఎండ, వేడిగాలుల ప్రభావం మంటలను తలపిస్తుండటంతో బయటకు రాలేకపోతున్నారు. ఇళ్లల్లోని వాటర్ ట్యాంకుల్లో నీరు వేడెక్కిపోతోంది. గృహోపకరణాలు సైతం వేడిగా తయారై ఎండల తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. వేసవి ప్రారంభంలో ఎండల తీవ్ర అంతగా లేక అంతంతమాత్రంగా సాగిన ఏసీలు, ఎయిర్ కూలర్లు, ఫ్రిజ్‌ల అమ్మకాలు గత వారం రోజుల నుంచి గణనీయంగా పెరుగుతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. జూన్ చివరి వారం వరకు ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ఆయా పరికరాల కొనుగోలుకు వినియోగదారులు ప్రాధాన్యత ఇస్తున్నారు.

జీవనోపాధిపై ప్రభావం

ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు శీతలపానీయాలు, సీజనల్ ఫ్రూట్స్ వినియోగం పెరుగుతోంది. ఇప్పటికే ఎక్కడికక్కడే జ్యూస్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. పలు రోడ్లలో బొప్పాయి, పుచ్చకాయలు, పండ్ల అమ్మకాలతో పాటు చెరకు రసం ఇతరత్రా జ్యూస్ దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఉష్ణోగ్రతలు ఉగ్రరూపం దాల్చుతుండటంతో చిరువ్యాపారుల జీవనోపాధిపై పెను ప్రభావం చూపుతున్నాయి. తినుబండారాలు, రోడ్డుపక్కనే ఇతరత్రా వ్యాపారాలు సాగించే చిరువ్యాపారులు ఎండలో తిరగకపోవడంతో వారి జీవనోపాధికి తీవ్ర విఘాతం కలుగుతోంది. వ్యవసాయ కూలీలు పొలం వెళ్లి పనులు చేసుకునేందుకు అవకాశం ఉండటంలేదు. అనునిత్యం రద్దీగా ఉండే పలు కూడళ్లు నిర్మానుష్యంగా ఉండటంతో వ్యాపారాలు వెలవెలబోతున్నాయి. కార్మికులు తమ విధులకు హాజరయ్యేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వడగాల్పుల ప్రభావం నుంచి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



తణుకులో నిర్మానుష్యంగా మారిన ప్రధాన కూడలి

30 మందికి వడదెబ్బ

ఏలూరు టౌన్ : భానుడి భగభగలతో జనం అల్లాడిపోతున్నారు. తీవ్రమైన ఎండ వేడిమితో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉదయం నుంచే ప్రచండ భానుడి ప్రతాపానికి జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రోజురోజుకూ మరింత వేడిమి పెరుగుతూ ఉండడంతో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు ఏవీ పనిచేయటం లేదు. ఇక శుక్రవారం ఏలూరు నగరం, పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన ఉష్ణోగ్రతలతో సుమారు 30 మంది వరకు వడదెబ్బకు గురయినట్టు తెలుస్తోంది. ఎండ వేడిమితో వడదెబ్బకు గురై అనారోగ్యం బారిన పడిన వ్యక్తులను ఏలూరు జీజీహెచ్‌కు తరలించగా వైద్యులు వీరికి వైద్య చికిత్సలు అందించారు. వారి ఆరోగ్యం కుదుట పడడంతో ఇళ్లకు వెళ్లినట్టు వైద్యులు చెబుతున్నారు.

జగన్ హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి



పెంటపాడు : వల్లూరుపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

బీసీల పక్షపాతి సీఎం జగన్

ఏలూరు (టూటౌన్): బీసీల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి నిరూపించుకున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ అధ్యక్షుడు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజు రాజగోపాలాచారి అన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్‌గా బీసీల ఆడబిడ్డ గంటా పద్మశ్రీ ప్రసాదరావుకు ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ సెంటర్‌లోని సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాల వద్ద సీఎం జగన్ చిత్రపటానికి శుక్రవారం సాయంత్రం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాలాచారి మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా ప్రోత్సహిస్తోన్న మాజీ మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని), దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు, ఉమ్మడి పశ్చిమలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీలు వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటూ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 14 ఎమ్మెల్యే, రెండు ఎంపీ స్థానాలను గెలిపిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు అన్ని రంగాల్లోనూ అధిక ప్రాధాన్యత ఇస్తోన్న సీఎం జగన్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కిలారి బుజ్జి, కిలాడి దుర్గారావు, తూర్పుకాపు సంఘం అధ్యక్షుడు అబ్బిరెడ్డి రంగ ముత్యాలు, బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఆర్ విఠల్ కుమార్, జిల్లా కార్యదర్శి పి.ఏసురాజు, బీసీ నాయకులు బాయి వెంకట్రావు, ఈదలాడ నాని తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నేడు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

ఉండి: ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారం గోడౌన్స్ సమీపంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయ భవన నిర్మాణానికి శనివారం ఉదయం ఎనిమిది గంటలకు శంకుస్థాపన చేయనున్నట్టు ఆచంట ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ, తూర్పు గోదావరి ఉమ్మడి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్లు, రాజంపేట ఎంపీ పీవీ మిధున్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ విచ్చేస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులంతా హాజరుకావాలని కోరారు. శ్రీరంగనాథరాజు వెంట మండల సర్పంచ్‌ల చాబర్ అధ్యక్షుడు దాసరి వెంకటకృష్ణ, అగ్రహారం సర్పంచ్ సూరవరపు కనకదుర్గా వెంకటాచార్యులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయ శంకస్థాపన పనులను పరిశీలిస్తున్న జిల్లా అధ్యక్షుడు రంగనాథరాజు

టైరుపేలి టిప్పర్ బోల్తా

పోడూరు: పాలకొల్లు – మార్టేరు రహదారి మార్గంలో శుక్రవారం మధ్యాహ్నం వేడంగి వంతెన సెంటర్ వద్ద బొండు ఇసుక లోడుతో వెళుతున్న టిప్పర్ లారీ అదుపుతప్పి పల్టీకొట్టింది. ఆ సమయంలో ఆ ప్రదేశంలో వాహనాలు, స్థానికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్, క్లీనర్ ప్రమాదం నుంచి స్వల్పగాయాలతో బయటపడ్డారు. పాలకొల్లు వైపు వెళుతుండగా రోడ్డుపక్కన నిలిపి ఉన్న టాటాఏస్ వాహనాన్ని తప్పించి ముందుకెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించేందుకు టిప్పర్‌ని డ్రైవర్ మార్జిన్‌లోకి నడిపాడు. తిరిగి రోడ్డు ఎక్కుతున్న సమయంలో లారీ వెనుకటైర్ పేలిపోయి పల్టీకొట్టిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.



వేడంగి వంతెన సెంటర్ వద్ద పల్టీకొట్టిన టిప్పర్‌లారీ

చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించేవారికే మద్దతు

ఏలూరు టౌన్: రాజకీయ చట్టసభలో నూర్‌బాషా దూదేకుల సామాజికవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని, తమకు ప్రాధాన్యత ఇచ్చే వారికే మద్దతు ఇస్తామని ఏపీ రాష్ట్ర నూర్‌బాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.పీర్‌మహ్మద్ డిమాండ్ చేశారు. ఏలూరులోని ప్రశాంత్ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ తమకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారుగా 22 లక్షల మంది నూర్‌బాషా దూదేకుల సామాజికవర్గం ప్రజలు ఉన్నారని వివరించారు. తమ డిమాండ్ల సాధనకు జూలై 2న గుంటూరులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి జిల్లాలోనూ సమావేశాలు నిర్వహించి తమ సత్తా చాటుతామన్నారు. నూర్‌బాషా దూదేకులకు చట్టసభల్లో అవకాశం కల్పించే వారికే మద్దుతు ఇస్తామని పీర్ మహ్మద్ తెలిపారు. సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ తమ కోరికను నెరవేర్చాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నేరుగా కలిసి సంఘం తరపున విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. తమ నూర్‌బాషా దూదేకులకు అందాల్సిన ప్రభుత్వ పరమైన రాయితీలు కల్పించేలా కృషి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా త్వరలో 15 వేల మందికి పైగా ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డి.మస్తానమ్మ మాట్లాడుతూ ఎస్టీ, ఎస్సీల కంటే తమ పరిస్థితి మరింత దయనీయంగా ఉందని చెప్పారు. మైనార్టీలకు, బీసీలకు అందే సాదారణ లబ్ధి కూడా తమకు అందటం లేదని అన్నారు. తమ సామాజికవర్గాన్ని గుర్తించి పేదలకు అందే రాయితీలు తమకు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కే సలీం, గుంటూరు జిల్లా కమిటీ అధ్యక్షుడు కె.మహ్మద్ ఖాజావలి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు కరీముల్లా వలీ, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు సిద్దయ్య, గుంటూరు జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి షేక్ నాగూర్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు బాజీ సైదా, పశ్చిమ జిల్లా యువజన అధ్యక్షుడు షేక్ మహ్మద్ రఫీ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహ్మద్, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పెదబాబు

వరి సాగులో వెదజల్లే పద్ధతితో మేలు



డాక్టర్ భరతలక్ష్మి

పెనుమంట్ర: వరి సాగులో నాట్లు వేసేకన్నా నేరుగా విత్తే (వెదజల్లే) పద్ధతిని అవలంబిస్తే మేలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహసంచాలకులు డాక్టర్ ఎం.భరతలక్ష్మి అన్నారు. శుక్రవారం పరిశోధనస్థానంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి విత్తనం నుంచి కోత వరకు వరి సాగులో యంత్రాల వినియోగంపై పరిశోధనలు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానంలో విత్తన అమ్మకాలు తుదిదశకు చేరాయని తెలిపారు. ఎంటీయూ 1318 రకం 70 క్వింటాళ్లు పూర్తిగా అమ్ముడైపోయిందన్నారు. ఎంటీయూ 1121, 3626, 1273, 1293, 1262, 1224, 1281, పీఎల్ఏ 1100 రకాలు కిలో రూ.35 చొప్పున, ఎంటీయూ 1271, 1282, 1224, 1262 రకాలు కిలో రూ.40 చొప్పున విక్రయిస్తున్నట్టు చెప్పారు. వీటి కోసం కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలన్నారు. ప్రధాన శాస్త్రవేత్త (వరి) డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్ణకు ప్రత్యామ్నాయంగా విడుదలైన ఎంటీయూ 1318 రకం ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాలోనూ రైతులు సాగుచేస్తున్నారని చెప్పారు. ఎంటీయూ 1262 ఆంధ్రప్రదేశ్‌లోనేకాక తెలంగాణలో ఎక్కువ విస్తరణలో సాగు చేస్తున్నారని వివరించారు. సమావేశంలో సీనియర్ శాస్త్రవేతలు కృష్ణాజీ, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు

ఏలూరు (టూటౌన్): ఈదురుగాలులుతో కూడిన తేలికపాటి వర్షానికి రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు నేలకొరిగాయి. శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా పెద్దెత్తున ఈదురుగాలు, తేలికపాటి వర్షం కురవడంతో దెందులూరు మండలం కొవ్వలి నుంచి ఏలూరుకు వచ్చే ప్రధాన రహదారిలో సుమారు 10 చెట్లు విరిగిపడ్డాయి. కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. చెట్లకున్న కేబుల్ వైర్లు రోడ్డుపై తెగిపడ్డాయి. ఈ చెట్లను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బ్యాంకు ఉద్యోగులపై కేసు నమోదు

భీమవరం అర్బన్: యూనియన్ బ్యాంకు మేనేజర్, మరో ఇద్దరు ఉద్యోగులపై భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. ఎస్సై మోహన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపూసలమర్రు గ్రామానికి చెందిన కొల్లి ముత్యాలరావు, తన భార్యకు గొల్లవానితిప్పలోని యూనియన్ బ్యాంకులో ఖాతాలు ఉన్నాయి. నాలుగు నెలలు క్రితం ముత్యాలరావు తన భార్య ఖాతా లోంచి రూ.7 లక్షలు, మరోసారి రూ.లక్షా వెయ్యి తీసి తన ఖాతాలో డిపాజిట్ చేశారు. దీనికి అప్పట్లో రసీదులు ఇచ్చారు. తన ఖాతా చెక్ చేసుకోగా సదరు నగదుతోపాటు తన ఖాతాలో ఉండాల్సిన మరో రూ.10 లక్షలతో కలిపి మొత్తం రూ.18 లక్షల వెయ్యి లేవని ముత్యాలరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

పథకాల అమలులో దేశానికే ఆదర్శం

- ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- అందరి సంక్షేమమే జగన్ లక్ష్యం
- వల్లూరుపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం


పెంటపాడు మండలం వల్లూరుపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పెంటపాడు మండలం వల్లూరుపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన కోరారు. నాలుగేళ్ల కాలంలో జగనన్న ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరిగితే దానిని విస్మరించి కాపుల ద్రోహి చంద్రబాబుకు వంతపాడటం పవన్‌కు తగదని హితవు పలికారు. అభివృద్ధిని మరిచిన చంద్రబాబు జగనన్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల కోసం పార్టీ పెట్టిన జనసేన నేత ఆయన కోసం కాక వేరే వ్యక్తికి కొమ్ముకాయడం పట్ల ప్రజలకు పూర్తి నమ్మకం కలగడం లేదన్నారు. వారాహియాత్ర చేద్దామనుకొని రెండు సార్లు కేవలం చంద్రబాబు వల్ల వాయిదా పడటం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాపుల రిజర్వేషన్ కోసం ముద్రగడ పద్మనాభం దీక్ష చేస్తే దానిని విచ్ఛిన్నం చేసేందుకు కాపులకు సంబంధం లేకుండా గుండాలతో ట్రైన్ తగులబెట్టించిన ఘనత చంద్రబాబుదన్నారు. తండ్రిని మించిన పాలన అందిస్తున్నారని ప్రజలు కొనియాడుతున్నారని కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పులూరి వరలక్ష్మి, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, రాచర్ల సొసైటీ అధ్యక్షుడు కుంచే సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యులు దెయ్యం శ్రీనివాసరావు, పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించండి


ఇరగవరంలో మాట్లాడుతున్న డీపీవో, తదితరులు

ఇరగవరం: జగనన్నకు చెబుదాం ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా పంచాయతీ అధికారి మల్లిఖార్జునరావు అన్నారు. శుక్రవారం ఇరగవరం మండల కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఎ.శ్రీనివాస్, పీవీఎస్ఎస్ మూర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బలుసులమ్మకు విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో బలుసులమ్మ అమ్మవారు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణ ఇలవేల్పు బలుసులమ్మ అమ్మవారికి శుక్రవారం ఆలయ అర్చకులు బ్రహ్మత్వంలో విశేష పూజలు జరిగాయి. ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పూజలను, అన్నసమారాధనను పర్యవేక్షించారు.

హెచ్ఐవీ బాధితులకు పోషకాహారం పంపిణీ


తణుకులో హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: హెచ్ఐవీ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెలగల అరుణ అన్నారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని సేఫ్ కేర్ సెంటర్‌లో శుక్రవారం వ్యాధిగ్రస్తులైన పిల్లలకు గౌతమి సాల్వెంట్ అధినేత మల్లిన రామచంద్రరావు సౌజన్యంతో నిత్యావసర సరుకులు, పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడకంతోపాటు తగిన పోషకాహారాన్ని తీసుకుంటే వారు జీవనకాలాన్ని పెంచుకోవచ్చని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్రరావు హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులైన చిన్నారులకు నిత్యావసర సరుకులు, పోషకాహారాన్ని స్వయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుంకవల్లి రామకృష్ణ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, డాక్టర్ పుప్పాల రాజరాజేశ్వరి, డీపీఎం డాక్టర్ శాంసన్, షేర్ ఇండియా పీవో జగదీష్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రఘు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరుణాకర చౌదరి, డాక్టర్ సత్యనారాయణ, సేఫ్ కేర్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం


తాడేపల్లిగూడెం మండలం అమృతపురంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్: ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని బీజేపీ నాయకులు భరోసానిచ్చారు. శుక్రవారం మండలంలోని అమృతపురం గ్రామం తంబయ్య చెరువు ప్రాంతంలో ఉపాధి కూలీల సమస్యలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మారిశెట్టి నరసింహమూర్తి, ఇంటలెక్చువల్ సెల్ జిల్లా కన్వీనర్ చిట్యాల రాంబాబు, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి పాటే నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో తాగునీరు అందుబాటులో లేదని కూలీలు వాపోయారు. దీనిపై బీజేపీ నాయకులు పై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మూగజీవులకు ఆదరణ కల్పించేందుకు సహకరించాలి


గోశాలను సందర్శించిన పట్టణ ప్రముఖులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే గోశాలలోని మూగజీవులకు ఆదరణ కల్పించేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని పట్టణ పుర ప్రముఖులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు ఈతకోట తాతాజీ, కాపునాడు పట్టణ అధ్యక్షుడు, న్యాయవాది మాకా శ్రీనివాసరావు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ నరిసే సోమేశ్వరరావులు కోరారు. పట్టణంలోని ఇందిరా నగర్‌లో భక్తాంజనేయ గోశాలను శుక్రవారం సందర్శించి, గోశాల నిర్వహిస్తున్న నార్ని త్రిమూర్తులకు నైతిక మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూగజీవులకు ఆదరణ కల్పిస్తున్న గోశాలను కొంత మంది ఉద్దేశపూర్వకంగా తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, గోశాలను కాపాడుకుంటామన్నారు. గోశాల సభ్యులు పాల్గొన్నారు.

దేశ పౌరులుగా చక్కని చదువులు చదవండి

తాడేపల్లిగూడెం (టీఓసీ): దేశానికి వన్నె తెచ్చే విధంగా భావి భారత పౌరులుగా విద్యార్థులు చక్కని చదువులు చదవాలని పలువురు విశ్రాంత టీచర్లు పేర్కొన్నారు. వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా గ్రేడ్-1 గ్రంథాలయంలో నిర్వహించిన శిబిరంలో శుక్రవారం విద్యార్థినీ విద్యార్థులకు పలు సబ్జెక్ట్స్‌పై అవగాహన చేశారు. యోగా ట్రైనర్ దుర్గమ్మచే యోగా క్లాసులు నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ప్రత్తి వీరాస్వామిచే వివిధ పాఠ్యాంశాలపై, విశ్రాంత ఎంఈఓ ఎస్.సాల్మన్‌రాజుచే ఇంగ్లీషు పాఠ్యాంశాలపై, ఎ.జనార్ధన్‌రావుచే హిందీ పాఠ్యాంశాలు బోధించారు.

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం సాధ్యం


ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న పెంటపాడు వైస్ ఎంపిపీ ముప్పిడి సరోజిని

తాడేపల్లిగూడెం అర్బన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం సాధ్యపడుతుందని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పెంటపాడు మండల వైఎస్ ఎంపీపీగా ఎన్నికైన ముప్పిడి సరోజిని శుక్రవారం ఉపముఖ్యమంత్రి కొట్టును కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కొట్టు మాట్లాడుతూ పెంటపాడు మండల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు ఒకే మాటపై అందరూ ఏకగ్రీవంగా ముప్పిడి సరోజినిని వైఎస్ ఎంపీపీగా ఎన్నుకోవడం పట్ల అభినందించారు. 2024 ఎన్నికల్లో పెంటపాడు మండలం నుంచి వైఎస్సార్‌సీపీకి అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు. పెంటపాడు ఎంపీపీ పదవిని బీసీ మహిళకు, వైఎస్ఎంపీపీ పదవిని ఓసి కాపు మహిళకు, మరో ఎంపీపీగా ఎస్సీ మహిళకు ఇవ్వడంతో సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. అందరిని సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, మండల వైఎస్సార్‌సీపీ గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, మండల పార్టీ కన్వీనర్ మైలవరపు విశ్వేరరావు (పెదబాబు) నల్లిమిల్లి అంజిరెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జగనన్న ధ్యేయం


సమావేశంలో మాట్లాడుతున్న సలహామండలి సభ్యులు

పెంటపాడు: రైతు సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. వ్యవసాయసలహామండలి సమావేశం మండల కార్యాలయం వద్ద అధ్యక్షుడు కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు దాళ్వా పూర్తయ్యే వరకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సభ్యులు నిత్యం రైతులతో అందుబాటులో ఉండటం సంతోషమన్నారు. కాలువలు వదిలిన దృష్ట్యా రైతులు నారుమడులకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ క్రాప్ నమోదు చేయించుకోలేని ప్రతి రైతూ తప్పక నమోదు చేయించుకోవాలన్నారు. జగనన్న రైతులకు అందిస్తున్న పలు పథకాలతో పాటు, ప్రభుత్వం వ్యవసాయ యంత్రీకరణ ద్వారా అందిస్తున్న పనిముట్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవో పార్ధసారది మాట్లాడుతూ కస్టమ్ హైరింగ్ సెంటర్లు (సీహెచ్‌సీ)లు గ్రామాల్లో ఏర్పాటు చేసుకొని వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు సబ్సిడీపై పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం .శేషగిరిరావు, ఎంపీడీవో సీహెచ్ బాలాజీ, సభ్యులు నల్లమిల్లి విజయానందరెడ్డి, కునుకు పుల్లయ్య, గుండుమోగుల మునీంద్ర, బుద్దన చంటి, తాడి బాస్కరరావు, నాగేశ్వరరావు తదితర వ్యవసాయ సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రతిష్టను పెంచండి


ఉపముఖ్యమంత్రి కొట్టును కలిసిన ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : తాడేపల్లిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రతిష్టను పెంచే విధంగా కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు మానే సత్యనారాయణకు సూచనలు చేశారు. గూడెం మండలం కొమ్ముగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మానే సత్యనారాయణ బదిలీపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మానే సత్యనారాయణ మర్యాద పూర్వకంగా శుక్రవారం ఉపముఖ్యమంత్రి కొట్టును కలిశారు. మంత్రి కొట్టు మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఘన చరిత్ర ఉందని ప్రతిష్టను పెంచే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నాడు -నేడు కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలను కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.

13న మండల పరిషత్ సమావేశం

తణుకు టౌన్: ఈనెల 13వ తేదీన తణుకు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీవీవీ రామ్‌ప్రసాద్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి తణుకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొవాలని కోరారు.

బాలలను దుకాణాల్లో పనిచేయిస్తే చర్యలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): చిన్న పిల్లలను దుకాణాల్లో పెట్టుకొని పని చేయించుకుంటే కేసులు నమోదు చేస్తామని తాడేపల్లిగూడెం సహాయ కార్మిక అధికారి కె.గోపికుమార్, తణుకు సహాయ కార్మిక అధికారి ఎం.కిరణ్ కుమార్, తాడేపల్లిగూడెం పట్టణ సబ్ ఇనస్పెక్టర్ జీజే ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్‌కే దుర్గా భవానీలు హెచ్చరించారు. పట్టణంలో శుక్రవారం అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు బాల కార్మికులను కొనుగొన్నారు. యజమానులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై ఎవ్వరూ కూడా బాల కార్మికులను పనిలో తీసుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ నగేష్, చైల్డ్ లైన్ టీం సభ్యులు జి.జె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ విక్రేతలకు వెబ్‌సైట్ పై అవగాహన


అవగాహన సమావేశంలో పాల్గొన్న విక్రేతలు, తదితరులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం ఎఫ్‌సీఐ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఎంఎస్ఎంఈ విక్రేతలకు జీఈఎం వెబ్‌సైట్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. విక్రేతలకు ప్రయోజనాలు తదితర విషయాలపై అవగాహన చేశారు. ప్రత్యేక అతిథిగా డీజీఎం కె.జయప్రసాద్, డివిజనల్ మేనేజర్ కుల్దీప్ సింగ్, మేనేజర్ రంజిత తదితరులు పాల్గొన్నారు.

అత్తిలి అభివృద్ధిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

అత్తిలి: మండలంలో అభివృద్ధి అంతా టీడీపీ హయాంలో జరిగిందంటూ తెలుగుదేశం నాయకులు చెప్పడాన్ని అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణీ ప్రసాద్ ఖండించారు. శుక్రవారం అత్తిలి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసన్నారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతిపై టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, గంటా నాగరాజు, కంకటాల సతీష్, ఆకుల చినబాబు, కందుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పెన్షనర్ ఈకేవైసీ సమర్పించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రతి పెన్షనర్, ఫ్యామిలీ పెన్షనర్ ఈకేవైసీ సబ్ ట్రజరీ ఆఫీసర్‌కు తప్పక సమర్పించాలని అసోసియేషన్ అధ్యక్షుడు బి.హరికుమార్ కోరారు. పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్స్ భవనంలో శుక్రవారం హరికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంకనూ 479 పెన్షన్‌దారులు ఈకేవైసీ సమర్పించలేదని, త్వరితగతిని సమర్పించాలని కోరారు. సెక్రటరీ వై.వి.సత్యనారాయణ, గరికిపాటి సుబ్రహ్మణ్య శర్మ, బి.సత్యనారాయణరాజు, విశ్వం రాజు, ఓ.కృష్ణకుమారి, కె.వెంకటేశ్వరరావు, వి.రామ్మోహన్‌రావు, పి.పార్వతి, ఎస్.శ్రీనివాసరావు, భాష, కె.సత్యనారాయణ, వి.వెంకటేశ్వర్లు, వెంకట్రామయ్య, సుబ్బారావులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

తణుకు అర్బన్: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ పి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తణుకు డీఎల్‌కే రోడ్డులోని సచివాలయ పరిధిలో మలేరియా నివారణ మాసోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు, వార్డు హెల్త్ సెక్రటరీ కె.మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.